S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

# NATIONAL SERVICE SCHEME UNIT-I (NSS)

**Report on**

# NASHA MUKTH BHARATH ABHIYAAN

**26.06.2025**

As per the proceedings of the APCCE and the directions of the principal the NSS UNIT-1&2 and The Eagle club in association with the police station Ganapavaram have organized the various programs like awareness programs and Rallies, poster making and slogans in and around our college on 26th June 2025 on the occasion of NASA MUKTH BHARATH ABHIYAN.

Drug Addiction is emerging to be a serious concern in the country, especially in the younger generation leading to dangerous consequences not just for the person using drugs, but on the family and society at large. Drug abuse has resulted in an increase in crime rate and had an overall detrimental impact on society. Prevention has proven to be the most effective strategy to counter this problem.

The Ministry of Social Justice & Empowerment is the nodal ministry for Drug Demand Reduction in the country and under its interventions it coordinates, implements and monitors several interventions like prevention, assessment of extent of the problem, treatment and rehabilitation of users, after care and follow up, dissemination of information among the public and generation of awareness in the community




SRI A MANIKUMAR SI GANAPAVARAM PS ADRESSING THE STUDENTS ON NMBA 26.06.2025








FELICITATION TO THE SI SRI A MANI KUMAR GANAPAVARAM PS







All the teaching and non teaching staff of the college participated in the Rally


Students are doing the PLEDGE on Nasha Mukth Bharath Abhiyaan







Dr. P.Nirmala Kumari Principal Starting the Rally from the college






GPS Map
Camera Lite
PF38+QP4, Ganapavaram, Andhra Pradesh 534198, India
Latitude
16.7021839°
Longitude
81.4622482°
Local 03:40:43 PM
GMT 10:10:43 AM
Altitude 6 meters
Thursday, 26.06.2025

















**HUMAN CHAIN By the students in association with Local PS staff and the SI of The Station**

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం నిర్వహణ

గణపవరం : స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరంలో జూన్ 26, 2025న NSS యూనిట్లు – 1 & 2 మరియు EAGLE క్లబ్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమం వాక్‌థాన్ తో ప్రారంభమైంది. కళాశాల సిబ్బంది , విద్యార్థులు మరియు గణపవరం పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. వారు చేతిలో ప్లకార్డులు పట్టుకుని , మాదకద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. నిర్మల కుమారి గారు అధ్యక్షత వహించారు.ఆమె యువతలో మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంపొందించడం ఎంత ముఖ్యమో వివరించారు. గణపవరం ఎస్ఐ శ్రీ ఎ. మణికుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై , మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు , అలాగే NDPS చట్టం ప్రకారం దాని పై వచ్చే శిక్షల గురించి సమగ్రంగా వివరించారు.ఆయన సందేశం యువతను బాధ్యతతో , మత్తుకు దూరంగా జీవించాల్సిన అవసరాన్ని చాటింది.

ఈ కార్యక్రమంలో డా. కె. స్వరూపారాణి ,శ్రీ NVNB శ్రీనివాసరావు, డా. జి.వి. రమణ, డా. ఎస్‌కె పరివీన్, శ్రీ ఎస్‌కె మోయిన్ అంసారి , శ్రీ పి. భాస్కరరావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అవ్యవస్థాపక సిబ్బంది మరియు అనేక మంది విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం మత్తు రహిత జీవనశైలి పట్ల బలమైన సందేశాన్ని ఇస్తూ , విద్యార్థులు మరియు సమాజాన్ని ఆరోగ్యంగా , బాధ్యతాయుతంగా, అవగాహనతో ఉండేలా ప్రోత్సహించింది. అనంతరం ఎస్ఐ శ్రీ ఏ. మని కుమార్ గారిని ప్రిన్సిపల్ గారు, కళాశాల అధ్యాపక బృందం శాలువా, మొమెంటులతో సత్కరించడం జరిగింది.

@ప్రిన్సిపల్ GDC GANAPAVARAM

NASHA MUKT BHARAT ABHIYAAN
Ministry of Social Justice and Empowerment, Govt. of India

**PRESSCLIPPINGS OF NMBA**

ఆంధ్రప్రభ

తదితరులు ఎ డి ఎ ను కలిశారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యవ్యతిరేక దినోత్సవం




**గణపవరం జూన్ 26 ఆంధ్రప్రభ.** గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఏ మణికుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువత ముఖ్యంగా మార్గ ద్రవ్యాలు వినియోగం వల్ల అనేక అనర్ధాలు ఉన్నాయని ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం అనేక శిక్షలు పడతాయని అన్నారు. యువత బాధ్యతతో మత్తుకి దూరంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి నిర్మల కుమారి,డా. కే స్వరూప రాణి, ఎన్.వి.ఎన్.బి శ్రీనివాసరావు,డా. జివి రమణ,డా.

27/06/2025 | West Godavari | Page : 3
Source : https://epaper.prabhanews.com

# సాక్షి

# మత్తుతో యువత భవిష్యత్ చిత్తు

గణపవరం: మాదక ద్రవ్యాల వినియోగంతో సమాజం సర్వనాశనం అవుతుందని, వీటికి అలవాటు పడిన యువత భవిష్యత్ కోల్పోతుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్-1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో కాలేజీలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, వాటి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ జీవితం విద్యాలయాల్లో మత్తు పదార్థాల వినియోగం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గణపవరం ఎస్సై మణికుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నిడమర్రు ఎస్సై వీర ప్రసాద్, చేబ్రోలు ఎస్సై సూర్య భగవాన్, వైస్ ప్రిన్సిపాల్ స్వరూప రాణి, ఎన్ఎస్ఎస్-1, 2 యూనిట్ల కో-ఆర్డినేటర్లు శ్రీనివాసరావు, జీవి రమణ, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ర్యాలీ**



గణపవరం: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న పోలీసులు, విద్యార్థులు




దెందులూరు: ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ సుమతి, ఎంపీడీఓ శ్రీదేవి



భీమడోలు: అవగాహన ర్యాలీ చేస్తున్న సీఐలు, తహసీల్దార్, అధికారులు



ఉంగుటూరు: మానవహారం నిర్మించిన విద్యార్థులు


27/06/2025 | Eluru(Denduluru) | Page : 9
Source : https://epaper.sakshi.com/


# ప్రజాశక్తి
www.prajasakti.com

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి - పాలకొల్లు**

మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా యువతతో పాటు అన్ని వర్గాలూ ఐక్యంగా పోరాడాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, విద్యార్థులతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీలో కూటమి నేతలతో పాటు పట్టణ సిఐ కె.రజనీ కుమార్, ఎస్ఐలు, రూరల్ సిఐ గుత్తుల శ్రీనివాస్, పలువురు ఎస్ఐలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం:** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక జడ్పీ హాల్ నుంచి పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో బొలిశెట్టి శ్రీనివాస్, డిఎస్‌పి విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర నుండి పోలీస్ ఐలాండ్ వరకూ సాగింది. ఎంఎల్‌ఎ మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం శారీరక, మానసిక, సామాజిక పరంగా వ్యక్తి, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రతిక్షణం తమ పిల్లలను గమనించాలన్నారు. సిఐ ఆర్ ప్రసాద్, రూరల్ సిఐ, రమేష్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు పాల్గొన్నారు.

**పెనుమంట్ర :** మత్తు పదార్థాలకు ఎవరూ బానిస కావొద్దని ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ కోరారు. మార్టేరు సెంటర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మత్తులోపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. పెనుగొండ సిఐ రాయుడు విజయ, ఎస్ఐ గంగాధర్, పెనుమంట్ర ఎస్ఐ స్వామి, ఆచంట



పాలకొల్లు :ర్యాలీలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు

ఎస్ఐ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**గణపవరం:** మాదకద్రవ్యాలు దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా గురువారం గణపవరం డిగ్రీ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానికులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి, ఎస్ఐ మణికుమార్ మాట్లాడారు. కె.స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**నరసాపురం :** వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం జరిపారు. సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి జె.గంగరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం భవిష్యత్తును నాశనం చేసుకోవడమే అన్నారు. యువత ప్రధానంగా చదువు మీద దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా చెడు సావాసాలు మానుకోవాలన్నారు. సిఐ బి.యాదగిరి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం, ఆనర్థాలను, క్రీడను ఏవిధంగా చట్ట రీత్యా నేరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపల్ బళ్లవాడ వెంకటరత్నం, కెవిఎస్ రంగారావు, డిఎస్ గంధం శ్రీరామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులుకారాజీ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పంజా సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.

**పాలకొల్లు :** అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ వాడకం, పొగాకు వినియోగం దుష్ప్రభావాలపై పాలకొల్లు ఎఎస్ఆర్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణా, చట్టపరమైన శిక్షలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల, గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ యామిని, ఎన్ఎస్ఎస్ జీవి కో ఆర్డినేటర్ ఎ.మంజీ, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ పాల్గొన్నారు.

**ఆకివీడు :** ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిన బూనాలని సిఐ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వరకూ సుమారు 1000 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అక్కడ సిఐ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యా వికాస్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, దుంపగడప ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, నేతలు పాల్గొన్నారు.




ఏలూరు జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/j9fb2p

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ

నేటి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని ఎస్ఐ ఆకుల మణికుమార్ పిలుపునిచ్చారు. గణపవరం పోలీస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలును ప్రిన్సిపల్ డాక్టర్ పి.నిర్మల కుమారి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

10:16 pm,26th Jun 2025

# ‘యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి’




ఏలూరుటైమ్స్–గణపవరం, జూన్ 26 : నేటి యువత మాదకద్రవ్యాలకు దూరంగాఉంటూ ఉజ్వల భవిష్యత్తుకు ప్రణాళికలు సిద్ధంచేసుకుని ముందుకు సాగాలని ఎస్ఐ ఆకుల మణికుమార్ పిలుపునిచ్చారు. గణపవరం పోలీస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలును డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి నిర్మల కుమారి వివరించారు.అనంతరం ర్యాలీ, మానవహారం నిర్వహించారు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు